# యక్షప్రశ్నలు

జి.ఎస్.రాజు

శ్రావణి అంటే, కాలేజీలో అందరికీ ఇష్టం. ప్రతి పరీక్షలోనూ ఆమే ఫస్ట్, ప్రతి ఎలొక్యూషన్‌లోనూ ఆమెదే పైచెయ్యి. అందరికన్నా తెలివైన స్టూడెంట్ శ్రావణి. అంతేకాదు శ్రావణి కాలేజీ అంతటికి అందగత్తె. ఆ వూళ్లో ఏ బ్యూటీ కాంటెస్ట్ పెట్టినా పాల్గొని క్రౌన్ సంపాదించేది. మగపిల్లలైతే సరేసరి, ఆడపిల్లలు కూడా శ్రావణితో మాటలు కలపాలనీ, స్నేహం చెయ్యాలనీ, ఆమె దుస్తుల ఫాషన్స్ అనుకరించాలనీ తాపత్రయం పడేవారు. శ్రావణితో స్నేహంగా ఉండే ఆడ పిల్లలకైనా సన్నిహితం కావాలని మగపిల్లలు ప్రయత్నించేవారు.

కాని శ్రావణి ఎవరికీ చనువివ్వలేదు. శ్రావణి తానే తెలివైన దానిననీ అందగత్తెననీ గర్వమని ప్రచారం చేసే వాళ్ళు నిరుత్సాహం పొందినవాళ్ళు, శ్రావణిని ఆకర్షించాలని చూసిన లెక్చరర్లను కూడా ఆమె లెక్క చెయ్యలేదు. శ్రావణి ధ్యాసలేకుండా తన చదువేదో తన దోవేదో తాను చూసుకొనే వాడు మధు ఒక్కడే. కొందరు మగ పిల్లలలో శ్రావణి విషయంలో మధుని రెచ్చగొట్టాలని చూసేవారు. ఆడపిల్లలు కూడా మధును గురించి శ్రావణిని రెచ్చగొట్టాలని ప్రయత్నించారు. శ్రావణిలోనూ, మధులోనూ మార్పులేదు.

ఇంతవరకూ ఏ సినిమాలోనైనా నడిచే కథే. ఓ ఎలొక్యూషన్ కాంటెస్ట్‌లో శ్రావణి, మధు ఉత్తర దక్షిణ ధ్రువాల్లా వాదించారు. ఇద్దరిలో ఎవరికి ఫస్ట్ మార్క్ ఇవ్వాలో తేల్చలేక జడ్జీలు ఇద్దరికీ కలిపి ఫస్ట్ మార్క్ ఇచ్చారు. మధులో పురుష పక్షపాతం అధికంగా వుందని శ్రావణి, శ్రావణిలో స్త్రీ పక్షపాతం ఎక్కువగా ఉందని మధు అనుకుంటూ ఇద్దరూ దూరంగానే అయిపోయారు. ఇద్దరు బాగా డబ్బున్న వారే. ఇద్దరూ తెలివైన వారే కాబట్టి ఒకరి సహాయం ఒకరికి అవసరం లేక వీరిద్దరూ సన్నిహితం కావడానికి అవకాశమే రాలేదు, రావు.

శ్రావణి, మధుల మధ్య వైరమైనా సరే, స్నేహమైనా సరే ఎవరు గెలుస్తారో చూడాలని కాలేజీ కాలేజంతా ఆసక్తితో ఉంది. ఒకరు జబ్బు పడితే ఒకరు సేవచేసే పద్ధతి, ఒకరు వెళ్తుంటే రౌడీలు హాని తలపెట్టినప్పుడు మరొకరు సాను భూతి చూపే పద్ధతి— ఇలాంటి సినిమా టిక్ సంఘటనలు శ్రావణి, మధులకు ఎదురయ్యే అవసరాలూ రావు. ఇద్దరికీ కుటుంబ వైద్యులున్నారు. ఇద్దరికీ కార్లున్నాయి. మందుకైనా, విందుకైనా, పొందుకైనా సమ ఉజ్జీలు కావాలంటారు గాని— అన్నిట్లో సమ ఉజ్జీలైనా శ్రావణి, మధు దగ్గర కావడం లేదు. ఇద్దరూ దగ్గర కావాలన్న ధ్యాస లేనివారు. ఇద్దరూ తెలివైన వాళ్లమే అన్న గర్వం ఉన్నవారు. ఇద్దరూ యాడమెంట్ నేచర్ కలవారు. శ్రావణి కోసం మగ పిల్లలు, మధు కోసం ఆడపిల్లలూ ప్రయత్నించి ఫలితం లేకపోవడంతో వాళ్లంతా కలిసి శ్రావణి— మధు కలిసేట్లు చేసి వాళ్లల్లో తమను చూసుకుంటూ వినోదించాలనే గొడవలో పడిపోయారు. ఎలా మరి!

ఓసారి కాలేజి పిక్నిక్‌లో యక్షప్రశ్నల కార్యక్రమం పెట్టుకున్నారు. ఆడ పిల్లలు, మగ పిల్లలు జట్లుగా ఏర్పడి యక్ష ప్రశ్నల్లాగా అడగడం, జవాబు చెప్పలేక పోయినవారు ఔట్ కావడం పద్ధతి. రెండు రోజులు సాగింది ఈ యక్ష ప్రశ్నల కార్యక్రమం. ఈ ఇంటలెక్చువల్ గేమ్‌లో చిట్టచివరదాకా నిలిచిన వాళ్ల శ్రావణి, మదు. వాళ్లిద్దరి మధ్య యక్ష ప్రశ్నల కార్యక్రమంలో ఎవరు ఔట్ కాకుండా నిలవ గలిగితే వాళ్లకు కాలేజి ఛాంపియన్ గౌరవం దక్కుతుంది. ఈ దశ దాకా వచ్చేసరికి కాలేజి అధికారులకు బెదురు ఏర్పడింది. స్పర్ధలు పెరిగి రాజకీయాలుగా మారతాయేమోననీ, రాజకీయాలు అనవసరమైన అల్లర్లకు దారి తీస్తాయేమోనని ప్రిన్సిపాల్ అనుమానించాడు.

శ్రావణి, మధు కూడా ఛాంపియనణషిప్ కోసం పట్టుదలలు పెంచుకున్నారు. ఇద్దరూ ప్రిన్సిపాల్ ముందుకు వెళ్లి ఎవరు ఛాంపియనో మేమే తేల్చుకొని ప్రిన్సిపాల్‌కు తెలుపుతామన్నారు. డిబేటింగ్ పెట్టడం, అందరి ముందూ వాదించుకోడం, ఆడిపిల్లలూ మగపిల్లలూ ఎవరినో ఒకరిని ఉత్సాహ పరచడం, రెండోవారికి అది గిట్టకపోవడం, వాదోపవాదాలు, జడ్జీలు ఎవరిని గెలిపించినా మరొకరికి అది ఇష్టం కాకపోవడం— ఇవన్నీ అవాయిడ్ చేయడానికి మేమే నిర్ణయించుకుంటామని శ్రావణి, మధు చెప్పడం పెద్ద రిలీఫ్ అనిపించింది. ప్రిన్సిపాల్ ఓకే అన్నాడు. యక్ష ప్రశ్నలేమిటి? ఏ సబ్జెక్ట్? ఎలా నిర్ణయాలు తీసుకుంటారు? ఇవన్నీ కూడా శ్రావణికి, మధుకే వదిలిపెట్టారు. అయితే స్టూడెంట్స్ వాళ్ళను అబ్జర్వ్ చేస్తూనే ఉన్నారు.

"నిన్న ఇద్దరు పార్క్‌లో కూచొని మాట్లాడుకుంటున్నారు"

"రాత్రి సినిమా హాల్ వద్ద కనిపించారు."

"ఉత్తర ధ్రువం, దక్షిణ ధ్రువంగా ఉండేవాళ్ళు నిన్న పబ్లిక్ గార్డెన్స్‌లో భుజాలు రాచుకుంటూ తిరగడం చూశాము."

"టాంక్ బండ్ మీద ఇద్దరూ లవ్ బర్డ్స్‌లాగా కేరింతలు కొట్టడం గమనించాము."

"నాలుగైదు వరసల వెనకనే నేను కూచున్నాను. రాత్రి సినిమాలో ఇద్దరూ ఒకరి భుజాల మీద ఒకరు చేతులేసుకొని తలలు తగిలించుకుంటూ ఏమిటేమిటో గుసగుస లాడారు."

"వాళ్లు సన్నిహితమైపోతున్నార్రోయ్ దేవుడా!" "శ్రావణి ఇలా తెగిస్తుందని అనుకోలేదే, ప్రమీలా!"

"ఎంతో దర్జాగా గర్వంగా ఉండే మధుగాడు శ్రావణితో అంత చనువుగా అంత సరదాగా ఉంటున్నాడేమిట్రా?"

"వాళ్ల మధ్య పోటీ పెట్టి వినోదం చూద్దామని మనమనుకుంటే, వాళ్లిద్దరూ మన ధ్యాసే లేకుండా కొత్త లోకాన్ని సృష్టించుకుంటున్నారేమిటి?"

"మధు అంటే ఒంటి మీద పాకే చీమలాగా తోసి పారేసేట్లుండేది శ్రావణి, అతనితో చేతులు చేతులు కలిపి, నడుం నడుం పట్టుకొని అలా తిరగాడానికి సిగ్గులేదూ, అనితా!'

"వాళ్లిద్దరూ కారులో టూంబ్స్ వైపు పోతుంటే చూశాము."

"శ్రావణి అతని వలలో పడిపోయింది, దీని తెలివంతా ఏమైంది రజనీ!"

"వాళ్లిద్దరూ ఇలా కుమ్మక్కయి మనల్ని అవమానిస్తారా, బుక్ షిట్."


"పదిహేను రోజులైంది వాళ్లిద్దరూ కాలేజీకి వచ్చి, అవునా రమేష్!"

"డిసిప్లినరీ యాక్షన్ తీసుకోమని ప్రిన్సిపాల్‌కు చెబుదామే."

"చివరకంతా జరిగింది. శ్రావణి, మధు కాలేజీ ఎగొట్టి ప్రణయ విహారాలు చేస్తున్నారన్న ఆరోపణతో స్టూడెంట్స్ ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ ఎంక్వయిరీ పెట్టాడు.

స్టూడెంట్స్ యూనియన్ ప్రతినిధులు, కాలేజీ అధికారులు కలిసి ఎంక్వయిరీ నడిపారు.





"ఎంక్వయిరీ ఎందుకు?"

"వీరిద్దరూ కలిసి కాలేజీ డిసిప్లిన్ భంగం చేశారు."

"ఎలా?" "మీరు బహిరంగంగా ప్రణయ కలాపాలు జరుపుతూ ఎవ్వర్నీ లెక్కచెయ్యడం లేదని ఫిర్యాదు."

"అది మా పర్సనల్ ఎఫైర్. దీనికి కాలేజీ ఎంక్వయిరీ ఏమిటి?

"మా స్టూడెంట్స్ ఇలా విచ్చల విడి ప్రేమ కలాపాల్లో చిక్కుకోవడం కాలేజీకి చెడ్డపేరు." "అయితే ఏం చేస్తారు?

"మిమ్మల్ని డిబార్ చేస్తాం." "మేం నెల రోజులుగా కాలేజీకే రావడం లేదు." "సరైన ప్రవర్తన చూపకపోతే కాలేజీలో మీకు ప్రవేశం ఉండదు."

"మీ ప్రవర్తన మాకిప్పటికే తల ఒంపులుగా వుంది" అన్నాడో స్టూడెంట్ ప్రతినిధి.

"మేమిలా ప్రవర్తించేట్లు చేసింది మీరే."

"అదేమిటి?" "మీరు ప్లాన్ చేసిన యక్షప్రశ్నల కార్యక్రమమే మమ్మల్ని కలిపింది."

"అదొక ఇంటలెక్చువల్ గేమ్‌గాని ఇలా విచ్చలవిడి సెక్స్ కోసం కాదు."

ఆ సబ్జెక్ట్ మీదనే యక్షప్రశ్నలు వేసుకున్నాం, ఛాంపియన్‌షిప్ ఇద్దరం గెల్చుకున్నాం."

"అదెలా?"

ఇద్దరూ కలిసి ఎంక్వయిరీ మీటింగ్‌లోనే ప్రిన్సిపాల్‌కు, స్టూడెంట్స్ యూనియన్‌కు తమ మెరేజి ఇన్విటేషన్ అందజేశారు. ఎంక్వయిరీని ఉపసంహరించారు.

శ్రావణి, మధు వెడ్ లాక్‌లో ఎలా పడ్డారు? వాళ్లిద్దరి మధ్య సాగిన యక్షప్రశ్న మేమిటి? ఆ యక్ష ప్రశ్నలకు వాళ్లకు సంతృప్తి కలిగించిన జవాబులేమిటి?

సెక్స్ సబ్జెక్ట్ కాబట్టి అందరికీ ఆసక్తి పెరిగింది. ప్రమీల, రజని, రాణి, శ్రీలేఖ్య, సౌందర్య అందరూ కలిసి శ్రావణితో ఉమ్మడిగా విడివిడిగా

ఇంటర్వ్యూలు సాగించారు. అలాగే వెంకట్రావ్, రమేష్, రామనాథం, డేవిడ్, ప్రమోద్‌లు మధు నంచి సమాచారం రాబట్టారు.

అందరూ తాము సేకరించిన సమాచారాన్ని క్రోడీకరరించి చెప్పిన దాన్ని బట్టి శ్రావణి, మధుల మధ్య వెల రోజులుగా సాగిన కథ బైటికి వచ్చింది.

★★ ★★★ ★★★ ★★ ★★★

ఓ రోజున కారులో టూంబ్స్ దగ్గరికెళ్లారు. అది టూరిస్ట్ స్పాట్ కాబట్టి రకరకాల జంటలు స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. టూంబ్స్ నిర్మాణం కింద వున్న బేస్‌మెంట్ ఆర్చిలో ఒక చోట కూచున్నారిద్దరూ. శ్రావణి చెయ్యి అతని చేతిలో వుంది. చాలా సేపు ఇద్దరూ మాట్లాడుకోలేదు.

''మనం ఎందుకు వచ్చాం ఇక్కడికి?'' అని మౌనాన్ని ఛేదించింది శ్రావణి. 'మరో యక్షప్రశ్న వేస్తారా, నేను రెడీ' అంటూ మధు ఆమె అరచేతిలో వేళ్ళతో లిపి లేకుండా రాస్తున్నాడు.

'ప్రపంచం అనుభవయోగ్యమైనదేనంటారా?'

'శ్రావణి గారూ! కాకపోతే ఇంతమంది ఇక్కడ ఎందుకు విహరిస్తున్నారు?'

'తేడాలు, విభేదాలు, విద్వేషాలు, కుళ్ళు, కల్మషం ఉన్న ఈ ప్రపంచంలో అనుభవించే స్వర్గమేముం దండి!' ఎందో శ్రాణిలో ఫిలాసఫీ ధ్వనించింది.

''మీరు చెప్పిన లక్షణాలకు లోబడని అనుభూతి కూడా ఉంది ప్రపంచంలో.'

'ఏమిటది?' ఓ చిన్న గాలితెర పీచి శ్రావణి కొంగు జారింది. మధు తనలో ఎక్కడ చూస్తున్నాడో శ్రావణికి తెలుసు. కదల్లేదు. మధు చేత్తో శ్రావణి పైట సరిగా వేయడంలో ఆమె భుజం స్పర్శించాడు.

'కుల మత వర్ణ వర్గ ధన పదవీ వ్యత్యాసాల ప్రభావం పడనిది కూడా ఉంటుందా?' అన్నది మళ్లీ శ్రావణి. 'ఉంటుంది' అన్నాడు మధు. అతని కళ్లల్లోకి చూసింది శ్రావణి. 'అదే సెక్స్. స్త్రీ పురుషుల మధ్య ఏర్పడే కోరిక, అనుభూతి. దానికి మీరు చెప్పిన వాటితో దేనితోనూ పనిలేదు. సెక్స్ ఈజ్ ఎబౌవ్ ఆల్' అన్నాడు. శ్రావణి అతని భుజం మీద కాస్సేపు తల ఆన్చి, 'మీరు రజనీష్ శిష్యులా ఏమిటి?' అని అతని బుగ్గ మీద మృదువుగా చపేటం వేసింది. వెంటనే ఆమె చేతిని పట్టుకొని మధు పెదవులకాన్చుకున్నాడు.

శ్రావణి లేచింది. 'మధుగారూ! స్నేహం పరిధుల్ని దాటుతున్నామేమో' అతని చేతిలోంచి తన చెయ్యి తీసుకోకుండానే ముందుకు నడిచింది.

'నా చెయ్యి వదలండి. పొరబాటున ఏడడుగులు వేసేస్తామేమో' అన్న మధు మాటకు శ్రావణి హృదయ పూర్వకంగా నవ్వింది. ఆమె కళ్లలో కొత్త కాంతి కనిపించింది మధుకు.

## నిజమే సుమా!

పూజాబేడి, పూజాభట్‌ల పేర్లు పరిశ్రమ లో కాస్త గందరగోళంగానే ఉంటాయి. ''అయినా! పూజాబేడీని 'పూజాబాడీ' అని పిలిస్తే సరిగ్గా సరిపోతోంది కదా!'' అంటూ కామెంట్ వేస్తోంది అంగాంగ ప్రదర్శన చేస్తున్న పూజాబేడీని గురించి పూజాభట్.



మరో రోజున— గండిపేట ప్రాంతంలో రోడ్డు పక్కగానే కారాపి శ్రావణి, మధు మాట్లాడుకుంటు న్నారు. 'నా ఫియట్ కన్న నీ మారుతి ముద్దొస్తోంది' అన్నది శ్రావణి 'నీ' అన్నందుకు కాస్త గతుక్కుకుంది. ఆమె కళ్లల్లోకి చూస్తూ మధు 'నా మారుతి మాత్రమే ముద్దొస్తోందా?' అని అభి ప్రాయంగా అడిగాడు. 'నా ఫియట్లో టూంబ్స్‌కు వెళ్లాం గదా, స్మూత్‌రన్ ఉంది కదూ' అని మాట మార్చింది శ్రావణి. 'నా మారుతికన్నానా?'' అన్నాడు మధు.

'కాలేజికి వెళ్లకుండా ఇలా తిరుగుతున్నందుకు ఎన్ని రకాలుగా ప్రచారం చేస్తున్నారో విన్నావా?' అని మళ్లీ 'నా' అన్నందుకు నాలిక కొరుక్కుంది శ్రావణి. అది గమనించాడు మధు.

'నీ ఫియట్‌తో పాటు నువ్వు ముద్దొస్తున్నావు నాకు. మరి నా మారుతితో పాటు నేనుకూడా నీకు ముద్దొస్తున్నానో లేదో చెప్పందే ఊర్కోను.'

'ఊర్కోక ఏం చేస్తావు?' సంశయిస్తూ అంది.

'ఏమో, రేప్ చేస్తానేమో' అని కొంటెగా చూశాడు.

'అసంభవం. ఆడదాని ఇష్టం లేనిదే మగవాడు ఆడదాన్ని ఏమీ చెయ్యలేడు.

'మగవాడు సెక్స్‌ను ఆడదాన్ని చూసి నేర్చుకుం టాడు.'

'ఆడది సెక్స్‌ను తన శరీర నిర్మాణాన్ని బట్టే నేర్చుకుంటుంది.'

'అవును కాబోలు.'

'కాబోలు కాదు. మగవాడి ఉద్రేకానికి అనుభవ రూపం ఇచ్చేది ఆడదే.'

'ఏమో అనుకున్నాను. కామ శాస్త్రోపాధ్యాయినివ నిపిస్తున్నావు.'

'శంకరాచార్యువంతటి మహాత్ముడు కూడా ఓ పండితురాలి వద్దనే కామ శాస్త్రం అభ్యాసించవలసి వచ్చింది!'

'నువ్వు పండితురాలివని ఒప్పుకోడం లో నాకు అభ్యంతరం లేదు. కాని ఇంకా సంతోషంగా ఉంది. ఎందుకంటే—నన్ను శంకరాచా ర్యుని ఉపమానంతో గొప్ప చేశావు' అంటూనే మధు శ్రావణి బుజం మీదికి చెయి వేసి గోముగా తన వైపు ఒత్తుకున్నాడు.

'మారుతీ కారులో కామశాస్త్రమేమిటి, ఛీ! కోతి వేషాలనిపిస్తుంది' అంటున్న శ్రావణి కపోలాల్ని, పెదవుల్ని నెమ్మదిగా వేళ్లతో నిమిరాడు మధు.

''మధూ! స్నేహం లోంచి చనువులోకి వెళ్లాం. చనువు లోంచి నర్మగర్భంగా మాట్లాడుకుంటూ సంతోషించడంలో పడ్డాం. మాటల్లోంచి స్పర్శల్లోకి దిగాం. ఈ మహా ప్రస్థానం ఎటు వైపు వెళ్తుందో...'' అంటూ శ్రావణి కళ్ళు మూసుకొని ఆలోచనలో పడింది.

'ఇందాక నువ్వే చెప్పావుగా, నీ ఇష్టం లేనిదే ఎటూ వెళ్లదు.'

'నువ్వు నన్ను సెడ్యూస్ చేస్తున్నావు.'

'అంటే—?'

'ఇష్టం కలిగేట్లు చేసుకోడం.'

'అది కూడా రేప్ కిందకే వస్తుందా?'

'ఛీ! మధూ! మగవాణ్ణి ఆడది నమ్ముకున్నట్లుగ ఆడదాన్ని మగవాడు నమ్మకోడు.'

'ఎందుకలా అనుకుంటున్నావు.'

'పెళ్లి అనే ఆచారమే లేకపోతే, ఆడదాని భోగించడానికి మాత్రమే మగవాడు వాడుకుం టాడు. పిల్లలు, సంసారం, బాధ్యతలు అనే పెట్టడం వల్ల అనుబంధమూ సెంటిమెంటు మగవాడు ఫీలవుతున్నాడు.'

'ఏమిటి, ధోరణి ఇలా మారింది?'

'మరో యక్షప్రశ్న. స్త్రీకి మగవాడి అవసరం ఎక్కువా, మగవాడికి స్త్రీ అవసరం ఎక్కువా?'

'శ్రావణి! నిజం చెబుతున్నాను. కేవలం సెక్స్ సుఖానుభూతి కోసమే అయితే ఎవరికి ఎవరు అవసరం లేదు. ఆ సుఖాన్ని కృత్రిమంగా పొం సాధనాలు ఎన్నో ఉన్నాయి. సంతానం కావాలనుకుం టేనే ఆడది మగవాడు కలిసి సుఖించాలి.'

'ఎగ్జాక్ట్లీ కరెక్ట్. ప్రమీల తనతో సుఖపడమనే నన్ను. మగవాళ్లతో కలిస్తే మన అందమంత ధ్వంసమై పోతుందనేది. రమేష్ ఎన్ని ప్రేమలేఖల రాశాడో నాకు! ఆరాధ్య దేవతగా చూసుకుంటాన వాడు. ఏమిటో, స్త్రీ తాను నమ్మినవాడి సంపూర్ణంగా తనని తాను అర్పించుకుంటుంది.'

'నేనొప్పుకోను' అన్నాడు మధు. శ్రావణి అత మీద నుంచి చెయ్యి తీసి ఆశ్చర్యంగా

మూసింది.

'స్త్రీ అర్పించుకుంటే సరిపోయిందా! పురుషుడు ఎంతో కోల్పోతే స్త్రీ మాతృమూర్తి కాగలుగుతుంది?' అని మధు పకాలున నవ్వాడు. ఆ జోక్ శ్రావణి స్వీకరించింది.

'చాలు, మితిమీరుతున్నావు, వెళ్దాం. కారు స్టార్ట్ చెయ్యి' అంది నిష్కర్షగా శ్రావణి.

శ్రావణి కర్చీఫ్‌తో ఆ పొద చాటున ప్లేస్‌ను శుభ్రం చేసి కూచుంది. మధు ఆ రోజున ఆ పార్క్‌లో అటు ప్రక్క ఉండమని చెప్పాడు. పొద చాటున కూచుంటే ఎవ్వరికీ కనపడరు. మధు కోసం ఎదురు చూడడం శ్రావణికి ఇబ్బందిగా ఉంది. అటూ ఇటూ పోతున్న యువకులందరూ తనవంకే తినేసేట్లు చూస్తున్నారు. కలిసి రాకుండా విడిగా ఎందుకు వచ్చానా, మధు ఎంత సేపటికి వస్తాడో, ఏదైనా ప్లాన్ మార్చుకున్నాడో, రాకపోతే మాత్రం ఇక అతని ముఖం చూసేది లేదు— ఇలా పరిపరి విధాల శ్రావణి ఆలోచనలు పోతున్నాయి.

'హాయ్.' అని వినిపిస్తే అటు చూసింది. మధు! కోప్పడుతూనే అతను వచ్చినందుకు ఆనందించింది. 'కాస్త జరుగు' అంటూ మధు ఆ పొద చాటు ఆమె పక్కన నక్కాడు. పొద చిన్నది కావడం వల్ల ఒకరి ఒళ్లో ఒకరు కూచున్నంత ఒరుసుకొని కూర్చోవలసి వచ్చింది. శ్రావణి రొమ్ములు అతనికి గుచ్చుకుంటూనే వున్నాయి.

'ఊ మాట్లాడు' అంది శ్రావణి. 'ఏ భాషలో' అన్నాడు. 'నీ ఇష్టం' అంది.

'ఇదుగో అమ్మాయ్ ఇప్పుడే చెబుతున్నా. తర్వాత నన్ను అనొద్దు. ఇంగ్లీషు పదాల్తో మాట్లాడుకుంటే అది సెక్స్ అంటారు.సంస్కృత పదాల్తో మాట్లాడుకుంటే శృంగారమంటారు. అచ్చ తెలుగులో మాట్లాడుకుంటే బూతులంటారు. ఏ భాషలో మాట్లాడమంటావ్' అంటూ మధు, శ్రావణిని కవ్వించాడు.

'ఎప్పుడూ ఆ సబ్జెక్టేనా?'

'యక్షప్రశ్నలు పూర్తయ్యాయా? పూర్తయితే మనం సంసార భాషలో పద్దాం.'

'నా పెదవులు ఇప్పుడు నా భుజం మీద ఉంటే ఎంత బాగుండేది!' అన్నాడు మధు.

'మధూ! డోంట్ టీజ్ మీ' అంటూ శ్రావణి అతనికి తన చెంపలతో ఒరిపిడి పెట్టింది.

ఆ రోజు శ్రావణికి, మధుకు పరిణామ దినం. శ్రావణి వాళ్లింటికి మధును ఆహ్వానించింది. పేరెంట్స్‌కు పరిచయం చేసింది. తామిద్దరమూ ప్రేమించుకుంటున్నామని చెప్పింది. ఆధునిక జీవితాల్ని అర్థం చేసుకోగలిగిన శ్రావణి పేరెంట్స్ సరేనన్నారు.

శ్రావణి తన గదిలోకి తీసుకు వెళ్లింది మధును.

'మన మీద కాలేజీ ఎంక్వయిరీ పెట్టారట తెలుసా?' అన్నాడు. మధు.

'తెలుసు.'

'ఎలా మరి?'

'అందుకే మా పేరెంట్స్‌తో నిన్ను కలిపాను. మీ పేరెంట్స్ ఏమంటారు?'

'నన్ను కాదనరు.'

'గ్రీన్ సిగ్నల్ ఇద్దరికీ లభించినట్లేనా?'

'నెల రోజుల్లో ఎంత గ్రంథం నడిపించావ్? సామాన్యురాలివి కావు శ్రావణీ!'

'నెల రోజుల్లోనే మన మధ్య ప్రేమ ఇంత పెరుగుతుందనుకోలేదు.'

'ఏం, ఇంకొన్ని రోజులు ప్రోలాంగ్ కావాలనుకున్నావా?'

'అమ్మో, ఏం అక్కరలేదు. ఈ నెల రోజుల్లోనే ఒకర్ని ఒకరం కావలసినంతగా అర్థం చేసుకున్నాం. ఇక నో స్పీడ్ బ్రేకర్' అంది శ్రావణి, మధుకు కాఫీ అందిస్తూ.

'ఎంక్వయిరీ విషయమేమిటి?'

'అది మన ప్రేమకు కెటాలిక్ ఏజెంట్ అవుతోంది. ఎంక్వయిరీలోనే మనం ఎంగేజ్‌మెంట్ న్యూస్ బ్రేక్ చేద్దాం' అంది శ్రావణి సంతోషం పట్టలేక మధుని కౌగిలించుకొని.

'నన్ను రేప్ చేస్తున్నావు' అన్నాడు శ్రావణిని ఇంకా దగ్గరకు తీసుకుంటూ మధు.

శ్రావణి తన ధోరణిలోనే ఉంది. 'మన ప్రేమ రోజురోజుకూ పెరగాల్సిందే. మన ప్రేమ తరగదు. మన కోర్కెలు అనుక్షణం పెరగాల్సిందే, కోరికలు తరగరాదు. తరగవు. మన జీవితంలో గంటలన్నీ క్షణాలైపోయి జీవితకాలం బాగా పెరిగిపోవాలి. గంట క్షణమైపోతే దేవుడు రాసిపెట్టిన మన జీవిత క్షణాలన్నీ గంటలుగా మారి జీవితం బాగా పొడుగైపోయి అనుభవం ఎక్కువ కాలం లభిస్తుంది. కళ్ళు మూసుకొని శ్రావణి చెప్పుకుంటూ పోతోంది.

'ఓ యక్షప్రశ్న వెయ్యి నీ జవాబుతో అదే మారిపోతుంది.'

'అడుగుతున్నాను, బి రెడీ; పెరిగినా తరిగేది ఏది?''

'చెబుతాను మళ్ళీ ఛీ అనగూడదు. కోపం తెచ్చుకోగూడదు. నా జవాబులో నిజాన్ని నువ్వు అర్థం చేసుకోవాలి. పెరిగిన తర్వాత తరిగే అంశం ఒక్కటే ఉంది చెప్పనా మరి!'

'ఊ, చెప్పు మధూ' అంది గోముగా శ్రావణి.

శ్రావణి చెవిలో మధు అన్నాడో లేదో శ్రావణి 'ఛీ' అని అతని నోరు మూసింది, చేతుల్తో కాదు. ఎగిసి పడుతున్న రొమ్ముల్ని కమ్ముతూ పెదవులతో మూసింది. అదే వాళ్లిద్దరి తొలిముద్దు. ఆ పట్టపగటి సమయం వెంటనే వాళ్లిద్దరికీ ఫస్ట్ నైట్‌గా మారింది.

★★ ★★★ ★★★ ★★ ★★★

ఆ తర్వాత ఎంక్వయిరీ రద్దయింది. వాళ్లిద్దరి పెళ్లి కాలేజీలోనే జరిగింది. మూడుముళ్లూ వేస్తూ శ్రావణికే వినిపించేట్లు 'ఆరోగ్యం ఫస్ట్, హెల్దీ బాడీ వల్ల ఏర్పడే హెల్దీ మైండ్ సెకండ్, హెల్దీమైండ్ ఉంటే హెల్దీ సెక్స్ ఉంటుంది— ఇది థర్డ్. ఇవే నాకు మూడు ముళ్లు' అన్నాడు. బ్యాండ్ మేళాల మోత, మంత్రాల జోరులో ఈ మాటలు శ్రావణికి తప్ప ఎవ్వరికీ వినబడలేదు.

